మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



గీత కార్మికులకు కాటమయ్య కిట్లను అందిస్తున్న అనిరుధ్‌రెడ్డి

# గీత కార్మికుల సంక్షేమానికి కృషి..

**తొలిసారిగా ప్రాణ రక్షణకు ప్రత్యేక కిట్లు:ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెల్లడి**

**జడ్చర్ల,అక్టోబరు 10 ప్రభాతవార్త :** తమ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి ప్రాణరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి చెప్పారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడంతో పాటుగా గత ప్రభుత్వాలు ఉన్నడూ చేయని రీతిలో గీత కార్మికుల ప్రాణరక్షణ కోసం రక్షణ కవచాలను కూడా అందిస్తోందని తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బిసి వెల్ఫేర్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ కూడా గీత కార్మికుల సంక్షేమాన్ని గురించి పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కారణంగానే అనారోగ్యంతో ఉన్న గీత కార్మికులు కళ్లు తిరిగి చెట్ల మీద నుంచి జారిపోయినా, ప్రమాదవశాత్తు చెట్ల నుంచి కిందకు పడిపోయి మరణించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. చెట్లపై నుంచి పడిపోయిన కారణంగా అనేక మంది గీత కార్మికులు ప్రాణాలను కోల్పోతున్నారనే విషయాన్ని గమనించిన తమ ప్రభుత్వం వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందని –మిగతా2లో..

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా

# సద్దుల బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు



గద్వాల కలెక్టరేట్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు

**గద్వాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి ఆవరణలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌరీమాత పూజ నిర్వహించి, బతుకమ్మ వేడుకలను అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు రంగు రంగుల బతుకమ్మలతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలియజేస్తూ బతుకమ్మ పండుగా సందర్భంగా ప్రజల బ్రతుకులు బాగుండాలని గౌరమ్మ తల్లిని వేడుకుందామన్నారు. మన పండుగ, మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక ఈ బతుకమ్మ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు. బతుకమ్మ పండుగ మన వారసత్వాన్ని కాపాడే గొప్ప పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగ ఉత్సవాల అనంతరం జిల్లా కలెక్టరేట్‌కు చెందిన మహిళా అధికారులు సంతోషంగా బతుకమ్మలను చేతబెట్టుకుని కలెక్టరేట్ కార్యాలయం నుండి తేరుమైదాన్‌కు వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్.డి.ఓ రామ్ చందర్, వివిధ జిల్లా శాఖలు అధికారులు, మహిళ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పర్యటన..

**మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లో**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన**

**దమగ్నాపూర్‌లో ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, కలెక్టర్ విజయేంద్రిబోయి**



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, కలెక్టర్ విజయేంద్రి బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యనందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలో జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు రాష్ట్ర రహదారులు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1 గం.లకు జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం పెద్దాయిపల్లి గ్రామంలో మధ్యాహ్నం 3.30 గం.లకు దేవరకద్ర నియోజకవర్గం సిసి కుంట మండలం, ఎర్రగట్టు, దమగ్నపూర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ల పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో కలిసి సిసి కుంట మండలం దమగ్నాపూర్‌లో పర్యటించి ఏర్పాట్లు పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ల శంకుస్థాపన పనులకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్లమెంట్, శాసనమండలి, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.



# తీరొక్క పూల సంబరం..

- ఉత్సాహంగా కొనసాగుతున్న బతుకమ్మ పండగ
- మహబూబ్‌నగర్ జడ్చర్లలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 10 ప్రభాతవార్త :** బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. తొమ్మిది రోజుల పూల పండగలో భాగంగా గురువారం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు ఆడి పాడుతూ ఉత్సాహంగా గడిపారు. మహబూబ్‌నగర్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ బతుకమ్మ సంబరాలను గౌరమ్మకు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. వెన్నముద్ద బతుకమ్మ తీరొక్క పూలతో తీర్చిదిద్ది ఆటపాటలు, కోలాటాలు, అవధుల్లేనిఆడబిడ్డల ఆనందాలతో బతుకమ్మ ఉత్సవాన్ని సంబరంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్, ఎంఇ బస్వరాజ్, లక్ష్మణ్ యాదవ్, షబ్బీర్ అహ్మద్, మల్లు నర్సింహారెడ్డి, సిరాజ్ ఖాద్రి, కౌన్సిలర్లు లక్ష్మణ్, జాజిమొగ్గ నర్సింహులు, ఉమర్, మోతిలాల్, పాషా, చిన్నా, తిరుమల వెంకటేష్, ఇతర పట్టణ పెద్దలు, మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జడ్చర్ల నల్లకుంట ట్యాంక్ బండ్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే

**జడ్చర్లలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

జడ్చర్లలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జడ్చర్ల నల్లకుంట వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ ఆడి అందరికి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు వంశీచంద్‌రెడ్డి, తుంగ రఘు, కాంగ్రెస్ మహిళ కార్యకర్తలు, డీఈఓ రవిందర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే,మున్సిపల్‌చైర్మన్



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్‌చైర్మన్



బతుకమ్మ సంబరాల్లో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యేలు,కలెక్టర్

# మీకు అండగా నేనుంటా..

- మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో బిజెపి సభ్యత్వాల జాతర
- ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ నాయకులు,
- కార్యకర్తలతో పార్టీ డిజిటల్ సభ్యత్వాలు నమోదు చేయించిన ఎంపి డికె అరుణ
- సభ్యత్వాల నమోదుపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎంపి డికె అరుణ
- మెంబర్‌షిప్‌లో భాగంగా 100 మందిని పార్టీలో చేర్పించిన నాయకులను సన్మానించిన ఎంపి డికె అరుణ



సభ్యత్వాలు అందజేస్తున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 10 ప్రభాతవార్త :** ఓట్లేసి గెలిపించిన మీకు అండగా నేనుంటానని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ భరోసానిచ్చారు. హన్వాడ (మం) గుడిమల్కాపూర్, బుద్ధారం హన్వాడ మండల కేంద్రంలో మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహించారు. ఎంపి డికె అరుణ ముఖ్య అతిథిగా హాజరై డిజిటల్ మెంబర్‌షిప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బిజెపి సభ్యత్వానికి అపూర్వ స్పందన వస్తోందని, ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని సభ్యత్వాలు చేయించాలని పిలుపునిచ్చారు. తనకు మెజార్టీ ఇచ్చి గెలుపులో భాగస్వాములైన హన్వాడ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉండి పని చేయాలని, లోకల్ బాడీస్‌లో మనం గెలవాలంటే ప్రతి కార్యకర్త 100 సభ్యత్వాలు తప్పనిసరిగా చేయించాలన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సభ్యత్వాలు పెంచాలని, క్షేత్ర స్థాయి వరకు కేంద్ర ప్రభుత్వం పథకాలు పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపి డికె అరుణ

**హన్వాడలో అన్ని సర్పంచ్‌లు గెలవాలి...**

మండల కార్యకర్తలు అంతా కష్టపడి పని చేయాలని అన్ని సర్పంచ్‌లు గెలవాలని ఎంపి పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికలే టార్గెట్‌గా కార్యకర్తలు పని చేయాలని కోరారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం...

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ ప్రేమ్‌నగర్‌లో దసరా ఉత్సవాల సంబురాల్లో ఎంపి డికె అరుణ పాల్గొన్నారు. కౌన్సిలర్ కిశోర్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపి పాల్గొని మహిళలకు చీరలు అందజేశారు. కాన్సర్ కిశోర్ సేవా కార్యక్రమాలు చేయడంపై అభినందించారు. దుర్గాదేవి ఆశీస్సులు పాలమూరు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కిశోర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధికి తోడ్పాటు..

- ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం ఆగదు
- రానున్న రోజుల్లో 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి
- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 10 ప్రభాతవార్త :** మహిళా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని మహబూబ్‌నగర్ గ్రామీణ మండలానికి చెందిన 11 మందికి, అర్బన్ మండలానికి చెందిన 109 మందికి రెండు మండలాల్లో కలిపి మొత్తం 120మంది లబ్దిదారులకు కళ్యాలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు. ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటన్నింటిని అధిగమించి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే ప్రధాన అంశంగా పరిగణించి, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజలకు అందిస్తున్నామని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3500ల ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, ఇండ్లు లేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో ఊరట కలిగిస్తుందని, మీ గురించి ఆలోచన చేసి మీకు అభివృద్ధి ఫలాలు అందించే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అన్నారు. దసరా పండగను అందరూ బాగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్, కౌన్సిలర్లు మోతిలాల్, రబియా అంజద్, పాషా, రషెద్, జాజిమొగ్గ నర్సింహులు, మోతిలాల్, మోసిన్, చెన్నవీరయ్య, ఏర్పాల నాగరాజు, పోతన్‌పల్లి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# సుస్థిర, సమగ్రాభివృద్ధే

# ఇందిరమ్మ రాజ్యం పరమావధి



నూతన ప్రాథమిక వ్యవసాయ కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి రూరల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త :** పెద్దమందడి, ఖిల్లాఘణపురం మండలాలతో నూతన వ్యవసాయం మార్కెట్ కమిటీ ఏర్పాటు డిజిటల్ కార్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సుస్థిర, సమగ్ర అభివృద్ధే పరమావధిగా పాలన చేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలంలో ఎమ్మెల్యే ఉమ్మడి మహబూబ్‌నగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పలు కార్యక్రమంలో కలిసి పాల్గొన్నారు. ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతన ప్రాథమిక వ్యవసాయ,సహకార పరపతి సంఘం కార్యలయ భవనాన్ని ప్రారంభించారు. వెంకటాం పల్లి గ్రామంలో సాగర కమ్యూనిటీ భవనం ఆగరం గ్రామ ప్రాథమిక పాఠశాల నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం రాయితి సిలిండర్ల ధ్రువపత్రాలను పంపిణీ చేసారు. దేశం గొప్ప పరిశ్రామిక, సామాజిక వేత్త రతన్ టాటా కోల్పోవడం బాధకరమన్నారు. మృతి పట్ల నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమగ్రాభివృద్దే పరమావధిగా పాలననందిస్తున్నామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో సుమారు నాలుగు లక్షల జనాభా, దాదాపు మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు. పెరుగుతున్న జనాభాకనుగుణంగా రైతుల సౌకర్యార్థం ఖిల్లాఘణపురం, పెద్దమందడి మండలలాకు మరో సారి వ్యవసాయం మార్కెట్ యార్డు ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి సుముఖత చూపారని తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో వానాకాలం సంబంధించి సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ని నేరవేరుస్తున్న సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నామన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలని, మహిళలను బలోపేతం చేసే దిశగా ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనలో మహిళలను భాగస్వాములను చేసామని,ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ భాద్యత మహిళ సంఘాలకు అప్పగించామన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమిలేదని, కేవలం అభివృద్ధి మాటున అవినీతికి కాబ్జాలకి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ,వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి కష్టాలు చెక్..

- 9 డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు
- అభివృద్ధి పనులకు రూ.22.94 కోట్ల మంజూరు
- రూ.14 కోట్లతో వర్షపునీటి కాల్వల నిర్మాణాలు
- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెల్లడి

**జడ్చర్ల,అక్టోబరు 10 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వం రూ. 22.94 కోట్లను మంజూరు చేసిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుద్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించాలని గురువారం మీడియాకు విడుదల చేసి ఒక ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీలో అభివృద్ధికి అత్యవసరమైన పనులకు నిధులు కావాలని తాను రూ.22.94 కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి సమర్పించగా ప్రభుత్వం వాటిని యదాతథంగా మంజూరు – మిగతా4లో..

## దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



**పెబ్బేరు అక్టోబర్ 10 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో గురువారం 8వ రోజు దుర్గాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం దుర్గతులను నివారించే పరాశక్తి ఎనిమిదవ రోజున దుర్గాదేవిగా దర్శనమిస్తుంది ఈ అవతారంలో దుర్గముడని రాక్షసి రెడ్డి అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి పంచ పకృతి మహా స్వరూపాలు మొదటిది దుర్గా రూపం బావ బంధాలలో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించే మాత కోటి సూర్య ప్రభలతో వెలుగొంది అమ్మను అర్పిస్తే శత్రు పీడనం తొలిగింపోతుంది. సర్వత్ర విజయం ప్రాపిస్తుంది ఎర్రని వస్త్రం సమర్పించి ఎర్రటి అక్షతలు, ఎర్రటి పుష్పాలతో అమ్మవారిని పూజించిన వారికి సకల రోగాలు అష్టైశ్వర్యాలు కలుగుతాయని ఈ కార్యక్రమంలో భవాని సేన యూత్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గంలో పెబ్బేరు మండలానికి పెద్దపీట

**పెబ్బేరు అక్టోబర్ 10 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో నిర్వహించిన పిఆర్‌టియుటిఎస్ 25 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రాష్ట్ర కమిటీలో పెబ్బేరు మండలానికి పెద్దపీట వేయడం జరిగింది. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా గుండ్రాతి నరసింహగౌడ్, కే చంద్రశేఖర్ రెడ్డి, అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కే ఈశ్వర్ రెడ్డి, పి మహేష్, జి అశోక్‌వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిగా డి దయానంద్, రాష్ట్ర మహిళా కార్యదర్శిగా షర్మిష్ట దేవిని రాష్ట్ర కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ లోకి పెబ్బేరు మండలానికి పెద్ద పీట వేసేందుకు కృషిచేసిన వనపర్తి జిల్లా పిఆర్‌టియుటిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైద్దారెడ్డికి సూరచంద్రశేఖర్ మండల శాఖ తరపున పెబ్బేరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి చిన్నరాములు, బి దుర్గా ప్రసాద్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ , హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## వికలాంగుల చైర్మన్ వీరయ్య జన్మదిన వేడుకలు

**వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో**



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వికలాంగులు

**పెబ్బేరు, అక్టోబర్10 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణం నందు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎస్ భాను కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించే హాస్పిటల్ నందు రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నందు వికలాంగులు మాట్లాడుతూ వీరయ్య విద్యావేత్తగా ఎంతోమంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దారు. అలాగే గత 10 సంవత్సరాల ప్రభుత్వ కాలంలో అణచివేతకు కారణమైన వికలాంగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వికలాంగులకు బాసటగా నిలిచి ప్రస్తుత ప్రభుత్వంలో వికలాంగులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షుడు ఎస్ భానుకుమార్, మహేష్, బీచుపల్లి, పెద్దిరమేష్, సుదర్శన్, రాముడు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యానికి ప్రశాంతత అవసరం..

**మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్**



భూత్పూర్ హెల్త్ సబ్‌సెంటర్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంలో మాట్లాడుతున్న చైర్మన్

**భూత్పూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** ప్రశాంతతతోనే మానసిక ఆరోగ్యం కల్గుతుందని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. గురువారం భూత్పూర్ పట్టణం పదోవార్డులో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రంలో నిర్వహించిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంలో చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం సామాన్య రోగులతో పాటు మానసిక రోగులు ఆసుపత్రులకు వస్తుంటారని, వారిని ఆరోగ్యాధికారులు సున్నితంగా పలకరిస్తూ మానసికంగానే చికిత్స చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్, సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్ ఇతర అధికారులు, వైద్య సిబ్బంధి పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి జన్మదిన వేడుక

**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్‌ల పంపిణీ**




జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు అక్టోబర్ 10 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రియతమ నాయకులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుల తనయుడు ప్రియతమ యువనాయకుడు వనపర్తి నియోజకవర్గ యువ నా యకులు ఎఐసిసి స్టేట్ కో ఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యరెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకొని ప్రభు త్వ ఆస్పత్రిలో ఉన్న పేషంట్లకు పండ్లు, బ్రెడ్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వ హించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మాజీసర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మణ్యం, కోఆప్షన్ సభ్యులు ఎండిముస్తాక్, కోర్రె నరేందర్ హరిబాబు, పాతపల్లి చంద్రశేఖర్, ఈశ్వర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజు రెడ్డి, ఆనంద్ సాగర్, ఆశన్న నాయుడు, రాజు నాయక్ , ఎల్లస్వామి, భారత్ కుమార్, వెంకటరత్నం నాయుడు, వడ్డే అంజి, గంధం అంజి, టి శివ గుమ్మడం ఆశన్న, విజయ్ గౌడ్, సాయిరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్ కృష్ణయ్య, బోట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని వెల్దండ హాసినికి ఘన సన్మానం

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి**



ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన వెల్దండ రామకృష్ణచారి వరలక్ష్మి దంపతుల కుమార్తె వెల్దండ హాసిని మొదటి ప్రయత్నంలోనే నీట్‌లో 531 మార్కులు సాధించి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి ఎంబీబీఎస్ సీటు సాధించిన వెల్దండ హాసినిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్యలో ఉన్నతంగా రాణించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సన్మానించిన వారిలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, ప్రభాకర్, జంగయ్య, రవిగౌడ్, శ్రీను, అశోక్, నాగయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# భూత్పూర్ బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**- బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ఇతర అధికారులు..**



భూత్పూర్‌లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్



బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్, మున్సిపల్ చైర్మన్ ఇతర అధికారులు, మహిళలు, బాలికలు

**భూత్పూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** బతుకమ్మ సంబరాల్లో భాగంగా బతుకమ్మ వేడుకల్లో ఏడవ రోజు వేపకాయల బతుకమ్మను స్థానిక మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంధి, ఆర్పీలు చూడ ముచ్చటగా రంగురంగు పూలతో తీర్చిదిద్దారు. పట్టణంలోని ఊరచెర్వు వద్ద ఏర్పాటు చేసిన ఈ వేడుకలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇతర నాయకులతో కలిసి కొంతసేపు బతుకమ్మ ఆడారు. మున్సిపాలిటీ ఆర్పీలు, ఇతర మహిళలు బతుకమ్మ బొడ్డెమ్మ ఆడారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ పూల పండుగ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతికి అద్దం పడుతుందన్నారు. ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ అని అభివర్ణించారు. తంగేడు, గునుగు ఇతర పూలతో బతుకమ్మను అలంకరించి సాంప్రదాయ బద్దంగా తెలంగాణ జానపద సాహిత్యంతో పాటలు పాడడం, బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కల్గిస్తోందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రతీ ఏటా ఎంతో సంబురంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, మేనేజర్ శంకర్‌నాయక్‌తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, జైదు శ్రీనివాసులు, కోరె పవన్, ఆగిరి రవి, శివరాములు, అబుబాకర్ సిద్ధిఖీతో పాటు బీఆర్ఎస్ నాయకులు మేకల సత్యనారాయణ, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, గడ్డం రాములు, సత్తూర్ సురేష్‌గౌడ్, పులగుర్ల మల్లేష్, గడ్డం యాదయ్య, వడ్ల బ్రహ్మయ్య, మాల విఠల్‌దాస్ వెంకటేష్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర లభిస్తేనే చెరుకు రైతులకు ఉపాధి



చెరుకు రైతుల సమావేశంలో పాల్గొన్న సంక్షేమ సంఘం నాయకులు

**ఆత్మకూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరుకు పండించే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తేనే చెరుకు రైతులకు మనుగడ సాధ్యపడుతుందని ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కృష్ణవేణి చెరుకు పరిశ్రమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న విజ్ఞప్తి చేశారు. గురువారం రోజు ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన ఉమ్మడి జిల్లా చెరుకు రైతుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెరుకు రైతులకు కనీసం టన్నుకు 5600 చెల్లిస్తేనే తెరకు పరిశ్రమ మనుగడ సాధ్యపడుతుందని లేనిపక్షంలో చెరుకు రైతులు ప్రత్యామ్నాయ పరిస్థితులను చూసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు చెరుకు రైతులకు టన్నుకు 5600 చెల్లించాలని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వరి పంటకు బోనస్ కింద 500 రూపాయలు ప్రకటించిన నేపథ్యంలో వచ్చే సీజన్ నుండి చెరుకు రైతులు వరి పంటను పండించేందుకు ముగ్గు చూపుతారని తద్వారా చెరుకు పరిశ్రమ మనుగడ సాధ్యపడదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణవేణి చెరుకు యాజమాన్యం నిర్ణయించిన ధరకే చెరుకును కొనుగోలు చేయాలని అంతేకాకుండా కొత్తకోట మండల పరిధిలోని ఉమ్మలపల్లి నుండి తిరుపతి ఫ్యాక్టరీ వరకు రోడ్డు నిర్మాణం జరిపిస్తేనే రావాణా మార్గం సులభతరం అవుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు. కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీలో కనీసం రోజుకు 35 టన్నుల చెరుకును గానుగ ఆడించాల్సి ఉంటుందని ప్రస్తుతం కేవలం 1500 నుండి 2000 టన్నుల వరకు మాత్రమే గానుగ ఆడిస్తున్న నేపథ్యంలో వరి కోతల సమయంలో రైతులు తీవ్ర ఇక్కట్లకు గురికావాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా చెరుకు రైతులను ఆదుకునేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా చెరుకు ఫ్యాక్టరీ సంక్షేమ సంఘం నాయకులు వాసారెడ్డి, చంద్రసేనారెడ్డి, భగవంతు రెడ్డి, ఆంజనేయులు, రవికుమార్, అరుణ్ కుమార్ తదితరులతో పాటుగా పలువురు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవరాత్రుల్లో నాటకం..

**- భూత్పూర్ శ్రీఅంజనేయస్వామి ఆలయంలో దుర్గామాత సన్నిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు**



భూత్పూర్‌లో నాటక ప్రదర్శనను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** దేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా శ్రీఅంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత దేవీ సన్నిధిలో అనునిత్యం సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి భూత్పూర్ బ్రహ్మ నంద నాటక అకాడెమి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ రాయభారం, బాలనాగమ్మలో మాయల ఫకీర్ పాత్ర నాటకరంగ ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుంది. నాటక ప్రదర్శనను స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారి సన్నిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని అన్నారు. బ్రహ్మానంద నాటక అకాడెమి ద్వారా గతంలో ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అకాడెమి అధ్యక్షుడు మురళీధర్‌గౌడ్ చొరవతో నాటక అకాడెమి పలు ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నాటకంలో దుర్యోధనుడు, కర్ణుడి పాత్రలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుడు బోరింగ్ నర్సింహులు అద్భుతంగా అభినయిస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారన్నా రు. నాటక అకాడెమి అధ్యక్షుడు మురళీధర్‌గౌడ్ మాట్లాడుతూ అందరి చొరవ, సహకారంతో నాటక అకాడెమిని ప్రగతి పథంలో నడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, బజార్ పరుశురాం, కొండయ్య, సత్తూర్ కృష్ణయ్యగౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, గొడుగు వెంకటరాజు, మండి ఆటో వెంకటయ్య, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం యాదయ్య, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, గడ్డం ఎల్లప్ప, పులగుర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజ



ఆయుధ పూజలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 10 ప్రభాతవార్త :** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆకాంక్షించారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా 8వ రోజు ఆయిన దుర్గాష్టమి రోజు విజయదశమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయుధ దళ పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ దంపతులు సతిసమేతంగా కలిసి జిల్లా పోలీసు ఆయుదాలకు, వాహనాలకు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో పోలీసులు ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలని బ్రాహ్మణులు మంత్రోచ్చారణాలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసు ఆయుధాలకు వాహనాలకు పూజలు నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించి మంచిపేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసు వారిపై ఉండాలని ఎస్పీ కోరారు. అదేవిధంగా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వనపర్తి సాయుధదళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, సాయుదదళ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, వనపర్తి సీఐ, నాగభూషణరావు. వనపర్తి పట్టణ ఎస్సైలు, జయన్న, రామరాజు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, నరేష్, శివ కుమార్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, సురేందర్, మగ్దూం బారి, సాయుధ దళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పుడు ఎఫ్ఐఆర్‌ను క్లోజ్ చేయాలని సీఐకి ఫిర్యాదు

**ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్**



తప్పుడు ఎఫ్ఐఆర్‌ను క్లోజ్ చేయాలని అలంపూర్ సిఐ రవిబాబుకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

**ఇటిక్యాల, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోదండాపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన తప్పుడు ఎఫ్ఐఆర్‌ను క్లోజ్ చేయాలని అలాగే ఎస్సీ, ఎస్టీ కేసులకు కౌంటర్‌గా కేసులు పెట్టిన సంబంధిత ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మండల పరిధిలోని కోదండపురంలోని సిఐ కార్యాలయంలో జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుల బృందం అలంపూర్ సిఐ రవిబాబుకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో జోగులాంబ గద్వాల జిల్లా కోదండపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మానవపాడు మండలం పల్లెపాడు గ్రామంలో ఈనెల 6వ తేదీ రాత్రి 11.30 గం.ల సమయంలో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఎస్సీ కాలనీలో దాడిచేసి ఒక వ్యక్తి గల పగులకొట్టి అడ్డుకోబోయిన మరో ఇద్దరిపై దాడి చేశారని వినతి పత్రంలో వివరించారు. జరుగున్న సంఘటనను ఒక వ్యక్తి వీడియో తీశారని కేసు బలంగా అవుతుందని భావించిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ నాయకురాలితో కోదండపురం ఎస్సై కుమ్మక్కై అదే గ్రామానికి చెందిన బిసి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తితో మైనర్ బాలికపై కామెంట్స్ చేశారని విడియో తీసిన వ్యక్తితో పాటు గొడవను అడ్డుకోబోయిన వారిపై ఎలాంటి విచారణ చేపట్టకుండా ఎలాంటి ఆధారాలు లేకుండానే కౌంటర్‌గా కేసులు నమోదు చేశారని ఈ విషయం తెలిసి గురువారం జోగులాంబ గద్వాల జిల్లా ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ బృందం పల్లెపాడు గ్రామానికి చేరుకుని అక్కడ ఎస్సీ కాలనీ వాసులతో సమావేశమై జరిగిన విషయంపై జరిగిన ఘటనను తెలుసుకుని అనంతరం జిల్లా ఎస్పీకి జరిగిన విషయం చరవాణి ద్వారా తెలిపిన అనంతరం నాయకుల బృందం కోదండపురం సిఐ కార్యాలయానికి చేరుకుని సిఐ రవిబాబుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భీమన్నమాదిగ, మస్తాన్ మాదిగ, రాజుమాదిగ, పోగుల రాజేష్ మాదిగ, శ్రీను మాదిగతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు..



దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి

**వనపర్తి టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త :** 29వ వార్డు కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి కాలనీవాసులు కమిటీ మెంబర్ ఆధ్వ ర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి పూజ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అనంతరం అల్పా హార కార్యక్రమం నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో వార్డ్ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, సత్యనారా యణ పార్థసారథి గౌడ్, ఈశ్వర్‌రెడ్డి, రవికాంత్ రెడ్డి, భాస్కర్, కవి రెడ్డి, సుదర్శన్ గౌడ్, రాఘవేందర్, వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొంటున్నారు.

## ఆత్మకూర్ జోన్ నూతన కార్యవర్గం...

**ఆత్మకూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లా కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ సంక్షేమ సంఘం ఆత్మకూర్ జోన్ కమిటీ నినూ తనంగా నియమించినట్లుగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ సంక్షేమ సంఘం ఆత్మకూర్ జోన్ అధ్యక్షులుగా జి రవికుమార్ , ఉపాధ్యక్షులుగా నాగేంద్రం, మాసూమ్ ప్రధాన కార్యదర్శిగా అరుణ్‌కు మార్, సహాయకార్యదర్శిగా నాగరాజు, శ్రీనివాసులు, కోశాధికారిగా సూరి, సలహాదారులుగా నల్లారెడ్డి , స్వామి, రాంరెడ్డి, కృష్ణయ్య గౌడ్ , రంగారెడ్డి , నరసింహులు , రాజేందర్ గౌడ్ , వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులను నియమించినట్లుగా ఆయన తెలిపారు.

## మృతులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



మృతులకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాజీ చైర్మన్

**గద్వాల, అక్టోబర్10, ప్రభాతవార్త:** గద్వాలమండలం చేనుగొనిపల్లి గ్రామానికి చెందిన మునెప్ప, మొద్దు చిన్నరాముడులు నిన్న పెబ్బేర్ దగ్గర జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారి లో ఇద్దరు మృతిచెందారు. ఈవిషయం తెలిసిన ఎమ్మెల్యే చేనుగొ నిపల్లి గ్రామంలోని వారి నివాసాలకు వెళ్లి మృతదేహాలకు పూల మాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు సాను భూతి తెలిపి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట గడ్డం కృష్ణరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీఎంపీటీసీ గంగన్న, మాజీ సర్పంచ్ గుర్రం సూరి, పూడూర్ రఘు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి కృషి..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వెల్లడించారు. ఈకిట్ వినియోగంపై ప్రభుత్వం కార్మికులకు శిక్షణ కూడా ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఎక్సైజ్‌శాఖ నుంచి కల్లు గీత కార్మికులుగా లైసెన్స్ పొందిన వారికి మాత్రమే ఈ కిట్లను అందిస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో గీత కార్మికులందరికి ఈ కిట్లు అందేలా చూస్తామని అనిరుధ్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి ఇందిర, ఎక్సైజ్ శాఖ ఎస్సై నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## పాము కాటుతో డిగ్రీ విద్యార్థి మృతి

**అయిజ అక్టోబర్ 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మేడికొండ గ్రామానికి చెందిన బోయ చెరువుల ఆంజనేయులు కుమారుడు బోయ లక్ష్మన్న (24) పాముకాటుతో మృతి చెందాడు బుధవారం సొంత పొలంలో పనిచేస్తుండగా పాము కాటు వేయటంతో గమనించిన కుటుంబ సభ్యులు గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. డిగ్రీ వరకు చదువుకున్న కుమారుడు ప్రయోజకుడై కుటుంబానికి అండగా ఉంటాడని భావించిన తమకు భరించలేని శోకం మిగిల్చి వెళ్లాడని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఎదిగిన యువకుడు పాముకాటుతో మృతి చెందటంతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. పోస్ట్ మార్టం అనంతరం గురువారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సిలిండర్ ధృవపత్రాలు అందజేత

**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలు పథకాల అమల్లో భాగంగా గురువారం దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకం పత్రాలను లబ్దిదారులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## దుర్గాదేవీ అలంకరణలో అమ్మవారు


అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్10 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం 8వ రోజు దుర్గాదేవీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమంలో మిర్యాల రాజయ్యపద్మ, ఉప్పు ఆంజనేయులు జ్యోతి, అల్లంపల్లి కృష్ణ అనిత దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ప్రత్యేక లక్ష్మి అష్టోత్తర శతనామావళి దుర్గాదేవీ శోత్ర పఠనం గావించి కుంకుమార్చన చేశారు. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఉప్పల ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఆర్య వైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, జిల్లా కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, వంగూరు మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి సురేష్‌తో పాటు జూలూరి బాలస్వామి, రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి, మొకురాల నరేందర్‌గౌడ్‌లు హాజరయ్యారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ముఖ్య అతిథులను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పూరి అనిల్, ప్రధాన కార్యదర్శి బిక్కుమండ్ల రాజు, కోశాధికారి పాలాది సంతోష్, మిర్యాల రాజయ్య, వజ్రలింగం, ఈశ్వరయ్య, దినేష్, సంతోష్, రాఘవేందర్‌తో పాటు ఆర్యవైశ్య మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి నుంచి చింతపల్లి ఉప్పునుంతల మీదుగా మద్దిమడుగు బస్ సౌకర్యం

**ఉప్పునుంతల,అక్టోబరు 10 ప్రభాతవార్త :** కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసి బస్సు కల్వకుర్తి నుంచి చింతపల్లి కంసానిపల్లి, ఉప్పునుంతల మీదుగా మద్దిమడుగు వరకు బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆర్టీసి వర్గాలు వెల్లడించారు. కల్వకుర్తి నుంచి సాయంత్రం 4గం.లకు బయలుదేరి సాయంత్రం 5.30 గం.లకు అచ్చంపేటకు చేరుకొని అక్కడి నుంచి నేరుగా మద్దిమడుగుకు వెళ్తుందని అక్కడే నైట్‌హాల్ట్ చేస్తుంది. తిరిగి మరుసటి రోజు ఉదయం 5.30 గం.లకు బయలుదేరి 7.30 గం.లకు చేరుకుని అక్కడి నుంచి నేరుగా ఉప్పునుంతల, కంసానిపల్లి, చింతపల్లి కల్వకుర్తి మీదుగా హైదరాబాద్ చేరుకుంటుందని వారు వివరించారు. ఈ బస్సు సౌకర్యాన్ని ఈ మార్గం గుండా ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగ పరచుకుని బస్సు సౌకర్యం కొనసాగించేలా సహకరించాలని ఆర్టీసి అధికారులు కోరారు.

**కల్వకుర్తి నుంచి అచ్చంపేటకు బస్సు సౌకర్యం కల్పించాలి:** కల్వకుర్తి నుంచి ఉదయం వేళల్లో అచ్చంపేటకు వచ్చే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని ఉప్పునుంతల, వంగూరు మండలాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు. కల్వకుర్తి డిపోకు చెందిన బస్సు కల్వకుర్తి నుంచి ఉదయం 5.30 నుంచి 7.30 వరకు మధ్య సమయంలో ఉల్పర, మొల్గర, సదగోడు మీదుగా ఉప్పునుంతల అచ్చంపేట వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కల్వకుర్తి డిపో అధికారులకు విన్నవించుకుంటున్నారు. అచ్చంపేట డిపోకు చెందిన బస్సు వస్తే తప్ప ఉదయం వేళల్లో హైదరాబాద్ నుంచి వచ్చే వారికి ఎంతో ఇబ్బంది ఏర్పడుతుందని కల్వకుర్తి డిపో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని కల్వకుర్తి నుండి అచ్చంపేట వరకు ఉదయం సమయంలో బస్సు నడిపించాలని ఆయా గ్రామాల ప్రజలు ఏకరువు పెట్టుకుంటున్నారు. కల్వకుర్తి డిపో మేనేజర్ స్పందించి ఉదయం 5.30 గం.ల నుంచి 7.30 గం.ల మధ్య సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని మండల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ


మహిళా లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఇటిక్యాల,అక్టోబరు 10 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవల్లి, మానవపాడు మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ మహిళ లబ్దిదారులకు రూ. 178 మందికి 1 కోటి 78 లక్షల 20 వేల 648 విలువ గల చెక్కులను గురువారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా లబ్దిదారులు అందు కున్నారు. చెక్కుల పంపిణీలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, మాజీ జడ్పీటిసి హను మంతురెడ్డి,మాజీ ఎంపిపి కోట్లఅశోక్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ రంగారెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, గజేందర్‌రెడ్డి,వావిలాల రంగారెడ్డి,రఘురెడ్డి,రవిందర్‌రెడ్డి,కిశోర్, నారాయణనాయుడు, చంద్రగౌడ్, వెంకటేష్ గౌడ్, సుధాకర్‌రెడ్డి, పెద్దదిన్నెవెంకటేశ్వరరెడ్డి, వెంకటన్న, దానం,మూడు మండలాల రెవెన్యూ అధికారులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం


అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల,అక్టోబరు 10 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణం విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మంతటి నారాయణను గురువారం శాలువాలు కప్పి, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు తిప్పర్తి నరెందర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణ పని చేసిన పాఠశాలలో అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాలకు,విద్యార్థులకు భౌతిక వనరులను కల్పించే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడినాడని అన్నారు. అవార్డు గ్రహీత ఎక్కడ పని చేసినా మంచి గుర్తింపు తెచ్చుకు న్నారని కొనియా డారు. ఉప్పునుంతల మండలంలోని కొరటికల్ పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు, కుట్టుమిషన్, ఇతరపత్రా సామాగ్రిని ఇప్పించారని గుర్తు చేశారు. మంతటి నారాయణ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడే జాతీయ ఉత్తమ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో దాదాపు 30 అవార్డులు పొందారని, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖలో జిల్లా మానిటరింగ్ అధికారిగా పనిచేసి విద్యార్థుల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని ఆయన అన్నారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు తిప్పర్తి నరెందర్‌రెడ్డితో పాటు, జంగిరెడ్డి, ప్రభాకర్, కుమారస్వామి, సాయిలు, జగన్‌రెడ్డి, ఖాజామైనొద్దిన్, శంకర్, రామస్వామి, రాంచంద్రయ్య, ఎంఎ గఫార్, రాంచంద్రారెడ్డి, ముత్యాలు, యూసఫ్, బాలీశ్వరయ్య పాల్గొన్నారు.

## ఎస్పీని సన్మానించిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు


ఎస్పీని సన్మానిస్తున్న రెడ్ క్రాస్ సభ్యులు

**కొత్తకోట అక్టోబర్ 10 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ప్రధాన కార్యదర్శి చిర్ల కృష్ణ సాగర్, జాయింట్ సెక్రటరీ మిషేక్ సభ్యులతో కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఈనెల 21 న పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీస్‌శాఖ తరపున ఏర్పాటు చేయనున్న మెగా రక్తదాన శిబిరంపై చర్చించారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసేందుకు మీ కృషి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం పి మెంబర్స్ గోనూరు యాదగిరి, ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ యూత్ కమిటీ నెంబర్, శ్యామ్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెనిమిళ్లలో సెంటర్ లైట్లు ఏర్పాటు



**ఉప్పునుంతల,అక్టోబరు 10 ప్రభాతవార్త:** మండలంలోని పెనిమిళ్ళ గ్రామంలో గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్యే సతీమణి అమ్రాబాద్ మాజీ జడ్పీటిసి, సిబిఎం ట్రస్టు ఛైర్‌పర్సన్ డా. చిక్కుడు అనురాధ ఆదేశాల మేరకు సెంటర్ లైట్లు ఏర్పాటు చేశారు. రేపు శనివారం దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో విద్యుత్ అలంకరణలో ఇబ్బందులు కాకుండా ఉత్సవాలు నిర్వహించే సమయంలో అంధకారంలో లేకుండా ఉండేందుకు లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆదేశించడంతో గురువారం సెంట్రల్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు అల్లి సత్యనారాయణతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




బతుకమ్మ వేడుకలలో చిన్నారులు


బతుకమ్మ వేడుకలలో చిన్నారులు


బతుకమ్మ వేడుకలలో మహిళలు

**మహబూబ్‌నగర్,అక్టోబరు10 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు మహిళలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 35వ వార్డు న్యూమోతినగర్‌లో బుధవారం బతుకమ్మ వేడుకలను మహిళలు అట్టహాసంగా జరుపుకున్నారు. బతుకమ్మలను పువ్వులతో అందంగా అలంకరించి గౌరమ్మకు పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు తేడా లేకుండా బతుకమ్మల చుట్టూ బొడ్డెమ్మ వేస్తూ పాటలు పాడుతూ అకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు పోతురాజు వేషధారణలో అందరికి ఆకర్షణగా నిలిచారు. అనంతరం బతుకమ్మలకు పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ యువజన సంఘం సభ్యులు, వార్డు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

### ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు

**ఉప్పునుంతల,అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల 30 పడకల ఆసుపత్రి ఆవరణలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారిణి డా.స్వప్న ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రంగు రంగుల పూలతో పేర్చిన గొబ్బెమ్మలను ఆవరణలో అమర్చి సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో అలంకరించిన గొబ్బమ్మలను ఆవరణలో బతుకమ్మ ఆడారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సద్దుల బతుకమ్మ సంబరాలను ఆసుపత్రి ఆవరణలో నిర్వహించడం పట్ల పలువురిని ఆకట్టుకుంది. ఈ సంబరాల్లో వైద్యాధికారిణి డా. స్వప్నతో పాటు సూపర్‌వైజర్ ప్రభావతి, నర్సింగ్ ఆఫీసర్ ఉఫత్, ఫార్మాసిస్టు కుమారచారి, ఎంఎల్‌హెచ్‌పి రాజు, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఉప్పునుంతల ఆసుపత్రి ఆవరణలో బతుకమ్మ సంబరాలు


## వాసవీమాతకు ముక్కు పుడక బహూకరణ


వాసవీమాతకు ముక్కు పుడుక బహూకరిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్10 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా వాసవీమాత విరాజిల్లుతున్నది. దేవీశరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా కొల్లోజు రాజేష్‌కుమార్ కుటుంబ సభ్యులు లక్ష్మి,అమృత్,లాస్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవీమాతకు 4.4 గ్రాముల బంగారు ముక్కు పుడుకను బహుకరించినట్లు ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజులు తెలిపారు. వేద మంత్రాలతో వాసవీమాత ముక్కు పూడకను పూజించి వాసవీమాతకు బహుకరించారు.కొల్లోజు రాజేష్‌కుమార్ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు వాసవీమాత ఆశీస్సులు ఉండాలని ఆలయ అర్చకులు ఆశీర్వదించారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## దుర్గాదేవీ అలంకరణలో అమ్మవారి దర్శనం

### -40 మంది జంటలచే చండీ హోమం




చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు కన్నుల పండువగా వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా 8వ రోజు వాసవీమాత దుర్గాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాత:కాల పూజలతో మొదలుకొని అభిషేకం, ప్రత్యేక పూజలు, దంపతులచే సామూహిక కుంకు మార్చనలు నిర్వహించారు. 700 వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి హోమం నిర్వహించడమే చండీ హోమమని ఆలయ ఫౌండర్‌ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు తెలిపారు. దేశప్రదవాలు శాంతించడానికి, గ్రహాల అనుకూలతలకు, భయభీతులు పోవడానికి శత్రు సంహరానికి శత్రువులపై విజయం సాధించడానికి తదితర కారణాలతో చండీయాగం నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. వీటిలో నవచండీ యాగం చేస్తే వాజపేయం చేసినంత ఫలం వస్తుందన్నారు. కావున భక్తులచే 40 మంది జంటలచే చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తలకొండపల్లి జెడ్పీ చైర్ పర్సన్ ఉప ్పల వెంకటేష్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు వితరణ,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయం త్రం మహిళలచే దాండియా కోలాటాలు నిర్వహించారు. కార్యక్ర మంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, సభ్యులు నారాయణ రాజు,దాచేపల్లి నితిన్‌కుమార్, పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్,శ్రీనివాసులు,సంబు ముత్యాలు,శేఖర్, కిరణ్‌ప్రసాద్, రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ ,గార్లపాటి శ్రీనివాసులు,చిగుళ్లపల్లి శ్రీధర్, శివ్వ జగదీశ్వర్, పట్టణ, మండల ఆర్యవైశ్యులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా చండీయాగం

◆ దుర్గాదేవీ అలంకరణలో వాసవీమాత




చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్10 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 54వ దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం వాసవీమాత దుర్గాదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష పూజా కర్యక్రమంలో పలువురు దంపతీయుతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు జిల్లా వైద్య అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి ప్రసాద్ దంపతులను పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైద్యాధికారి దంపతులను ఆలయ అర్చకులు బిల్లకంటి హరి బాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. వాసవీమాత వద్ద 40 మంది దంపతులు చండీయాగం నిర్వహించారు. అనం తరం పూర్ణాహుతితో పూజా కార్యక్రమాలను ముగించగా ఆలయ అర్చకులుపూజలో పాల్గొనిదంపతులను ఆశీర్వదించారు. అనం తరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మాస్టర్ బంగారు బాబు ఆధ్వర్యంలో శ్రీరక్ష కోలాట బృందంబతుకమ్మలు మరియు కోలాటాలను ప్రదర్శించారు. అనంతరం మాయ దృశ్య రూపాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వంతెనకు ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేయాలి

◆ బారీ కేడ్లను లేకపోవడంతో భారీ వాహనాలు అదుపుతప్పే ప్రమాదం..
◆ ఆర్అండ్‌బి అధికారులు వంతెనకి ఇరువైపులా ఇనుప బారికేడ్లను ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు


బారికేడ్లు లేక ప్రమాదభరితంగా ఉన్న దృశ్యం

**చిన్నచింతకుంట,అక్టోబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రం సమీపంలోని ఊకచెట్టు వాగుపై నిర్మించిన వంతెన ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేయాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు. వంతెన నిర్మించి నెలలు గడుస్తున్నా వంతెనకు ఇరువైపులా రక్షణగా ఇనుప బారీ కేడ్లను ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారుల భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులను వంతెన కిరువైపులా ఇనుప బారికేడ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. మరికొద్ది రోజుల్లో శ్రీకురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వివిధ వాహ నాలలో భారీగా తరలివస్తారు. మండల కేంద్ర సమీపంలోని వంతెన మీదుగా వందలాదిగా వాహనాలు నడుస్తాయి. వంతెన ఒకవైపు కింద కాలనీవాసుల నివాసాలు, మరోవైపు వ్యవసాయ పొలాలు ఉన్నాయి. వాహనదారులు అతివేగంతో ప్రయాణం చేస్తూ అదుపు తప్పితే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందే, మరోపక్క భారీ వాహనాల ప్రయాణాలు కొనసాగితే అనుకోకుండా భారీ వాహనం అదుపుతప్పి కాలనీ వాసుల ఇళ్లలో పైకి వెళితే ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు వంతెనకి ఇరువైపులా ఇనుప బారికేడ్లను ఏర్పాటు చేసి అటు వాహనదారుల, ఇటు కాలనీవాసుల ప్రాణాలను కాపాడాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ


ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్పీ దంపతులు, సిబ్బంది

**గద్వాల అక్టోబర్ 10 ప్రభాతవార్త:** శనివారం జరగబోయే విజయదశమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయుధ దళ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ టిశ్రీనివాస రావు సతీ సమేతంగా పాల్గొని ఆయుధ పూజ,వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండగ ముందు ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలెందుకు పోలీసు విభాగం నిరంతర కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బందికి, ప్రజలకు ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సత్యనారాయణ,సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, కార్యాలయ ఏఓ సతీష్ కుమార్, ఆర్ఐలు వెంకటేష్,హారిఫ్, గద్వాల్ సిఐ నాగేశ్వర్ రెడ్డి, రూరల్ ఎస్సై శ్రీకాంత్ ,ఆర్ ఎస్సై లు,సాయుధ దళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ పట్టివవేత


పిడిఎస్ రైస్‌ను పట్టుకున్న పోలీసులు

**నారాయణపేట టౌన్,అక్టోబరు 10 ప్రభాతవార్త :** అక్రమంగా పిడిఎస్ రైస్ అమ్మకాలకు నిల్వ చేసిన విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టణంలో దాడులు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో భీమప్ప కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా, మద్కల్ గ్రామానికి చెందిన వ్యక్తి గోపాల్‌పేట కాలనీ టౌన్‌లోని రేకుల షెడ్డులో పిడిఎస్ రైస్ అక్రమంగా నిల్వ ఉంచినందున టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించి 16 పిడిఎస్ రైస్ బ్యాగ్స్, 7.73 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డిటి కళప్ప పంచనామా అనంతరం భీమప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్సై ఆంజనేయులు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన రవాణా చేసిన, ఎవరికైనా అమ్మిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎఎస్సై హెచ్చరించారు.

## యువత దేశం కోసం, హిందూ ధర్మం కోసం పని చేయాలి

◆ భజరంగ్‌దళ్ అధ్యక్షులు వడ్ల శ్రావణ్‌కుమార్

**నారాయణపేట టౌన్,అక్టోబరు 10 ప్రభాతవార్త:** యువత దేశంకోసం, హిందూ ధర్మంకోసం పని చేయాలని భజరంగ్ దళ్ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ప్రవీణ్ కడుదాస్ అన్నారు. గురువారం నారాయణపేట పట్టణంలో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున దేశం కోసం హిందూ ధర్మం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో అన్నిటికంటే మన హిందూ ధర్మం చాలా గొప్పదన్నారు.అలాంటి ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత యువతపై ఉందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మంగలి నరసింహులు, ఉత్సవ సమితి అధ్యక్షుడు డా.రాంబాబు, కాంబ్లే సూర్యకాంత్, మేకలరామకృష్ణ, భజరంగ్‌దళ్ సహ ప్రముఖ నీరటి వెంకటేష్, విజయ్, ఆకాష్, రాకేష్, రవి, చరణ్, నరేష్, శివాజీ, రవి, బాలరాజ్, రితీష్, తిరుపతిగౌడ్ ఉన్నారు.


ఆయుధ పూజ నిర్వహిస్తున్న దృశ్యం

## బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**-కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జర్పుల శివరాం**



బతుకమ్మ వేడుకల్లో ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది

**కల్వకుర్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్‌లో మరియు సాధారణ కాన్పుల గది దగ్గర ఆయుధ పూజా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ పండుగను ఆసుపత్రి సిబ్బంది అందరు ఆటపాటలతో ఆసుపత్రి ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు యశోదబాయి, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**బిజినపల్లి, అక్టోబరు 10 ప్రభాతవార్త:** మంగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 21 సంవత్సరాల తరువాత గురువారం ఒకచోట కలుసుకున్నారు. 2002, 2003 బ్యాచ్ విద్యార్థులు, ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదివామని అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకుని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి కలయిక మరుపురానిదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కురుమూర్తి, స్వామిమల్లికార్జున్, మోహన్, నరేష్, పర్వత్‌రెడ్డి, కృష్ణయ్య, రాజేష్, తిరుపతయ్య, సుధాకర్, నవిత, రాధా జ్యోతి, మల్లీశ్వరి, సాయిలీల పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా వాల్మీకి కులానికి చెందిన బోయ శరణప్పను నియమితులైన సందర్భంగా గురువారం పట్టణ వాల్మీకి సంఘం కమిటిసభ్యుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వాల్మీకులంతా ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. వాల్మీకులపై ప్రత్యేక దృష్టి పెట్టి డైరెక్ట్‌గా ఎంపిక చేసిన ఎమ్మెల్యే పర్ణికరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ వాల్మీకి సంఘం సభ్యులు ఉన్నారు.

## ఏకాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, అక్టోబరు10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి కీ॥శే॥ పురుషోత్తంరెడ్డి ఏకాదశ దినకర్మ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, నారాయణపేట జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే



క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మక్తల్ చెరువు సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బొందల్‌కుంట గ్రామానికి చెందిన ప్రవీణ్ రక్త గాయాలతో స్పృహ తప్పి పడి ఉన్నారు. హైదరాబాద్ నుండి మక్తల్‌కు వస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విషయాన్ని గమనించి రక్త గాయాలతో స్పృహ తప్పి పడిఉన్న వ్యక్తిని తన వాహనంలో ఎక్కించుకుని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్సలను నిర్వహించాలని వైద్యులను ఆదేశించారు. ప్రతినిత్యం ప్రజాసేవలో మమేకమై ముందుకు సాగుతున్న మన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ మానవత్వం చాటుకున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**ఉప్పునుంతల, అక్టోబరు 10 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణం విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మంతటి నారా యణను గురువారం శాలువాలు కప్పి, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు తిప్పర్తి నరెం దర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణ పని చేసిన పాఠశాలలో అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాలకు, విద్యార్థులకు భౌతిక వనరులను కల్పించే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడినాడని అన్నారు. అవార్డు గ్రహీత ఎక్కడ పని చేసినా మంచి గుర్తింపు తెచ్చుకు న్నారని కొనియా డారు. ఉప్పునుంతల మండలంలోని కొరటికల్ పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు, కుట్టుమిషన్, ఇతరపత్రా సామాగ్రిని ఇప్పించారని గుర్తు చేశారు. మంతటి నారాయణ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడే జాతీయ ఉత్తమ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో దాదాపు 30 అవార్డులు పొందారని, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖలో జిల్లా మానిటరింగ్ అధికారిగా పనిచేసి విద్యార్థుల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని ఆయన అన్నారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు తిప్పర్తి నరెందర్‌రెడ్డితో పాటు, జంగిరెడ్డి, ప్రభాకర్, కుమారస్వామి, సాయిలు, జగన్‌రెడ్డి, ఖాజామైనొద్దిన్, శంకర్, రామస్వామి, రాంచంద్రయ్య, ఎంఎ గఫార్, రాంచంద్రారెడ్డి, ముత్యాలు, యూసఫ్, బాలీశ్వరయ్య పాల్గొన్నారు.

# నాణ్యతతో పనులు చేపడుతున్నాం..

◆ ఘనప సముద్రం మరమ్మత్తు పనులలో అవినీతికి తావు లేదు

◆ వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ఖిల్లాఘణపురం అక్టోబర్ 10 ప్రభాతవార్త :** ఘనప సముద్రం మరమ్మత్తు పనులను ఎలాంటి అవినీతికి అక్రమాలకు తీవు లేకుండా నాణ్యత వంతంగా పనులు చేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు అభివృద్ధి పనులను ఆయన డిసిసి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని పిఎసిఎస్ దగ్గర వారు మాట్లాడుతూ రతన్ టాటా మరణానికి ఒక నిమిషం పాటు అందరూ మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘనప సముద్రం పనులు చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు కొందరు ప్రెస్ మీట్‌లు పెట్టారని అలాంటి వాటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో తావు లేదన్నారు. ఘనప సముద్రం ముంపుకు గురవుతున్న వ్యవసాయ భూములకు ఎకరాకు 13 లక్షల రూపాయలవరకు నష్టపరిహారం ఇప్పించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయం చేస్తున్న రైతులకు రైతు పెట్టుబడి ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తున్నామని రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు పరచడంలో బాధ్యతతో ముందుకువెళ్తున్నామన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన దాఖాలాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వడానికి అన్ని విధానాలు రూపొందిస్తున్నామని డిజిటల్ రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వం నుండి పొందే అన్ని రకాల సేవలు ప్రజలకు అందుతాయని ఆయన చెప్పారు. ఘణపురం, పెద్ద మందడి రెండు మండలాలను కలిపి ప్రత్యేకంగా వ్యవసాయం మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామమని రెండు మండల ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. అంతకు ముందు ఆగారం గ్రామంలో అదనపు తరగతితో పాటు వెంకటం పల్లి గ్రామంలో సగర కామ్యునిటీ భవనాన్ని మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలోని గోదాములు హైదరాబాద్‌కు బస్ , విద్యుత్ టవర్స్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ అధ్యక్షులు మురళీ ధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్‌కుమార్, వెంకటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, ఆగారం ప్రకాష్, సాయి చరణ్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, గంజాయి రమేష్, డాక్టర్ నరేందర్ గౌడ్, కృష్ణయ్యగౌడ్, శేఖర్‌రెడ్డి, విజయలక్ష్మి, బాబు ,రాములు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పిఎసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

# నీటి సరఫరాలో నిర్లక్ష్యం వద్దు

**మిషన్ భగీరథ అధికారులకు అనిరుధ్‌రెడ్డి హెచ్చరిక**

**జడ్చర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త :** సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయాలు కలిగితే సహించబోనని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి మిషన్ భగీరథ అధికార సిబ్బందిని హెచ్చరించారు. దసరా సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనిరుధ్‌రెడ్డి మాట్లాడారు. తనకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి జడ్చర్ల పట్టణం నుండి కూడా మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంగా ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. కేవలం సాంకేతిక కారణాలతోనే కాకుండా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కూడా నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదనే ఫిర్యాదులు కూడా తన దృష్టికివచ్చాయని పేర్కొన్నారు. బాలానగర్ మండల కేంద్రంలో ప్రజలకు కాకుండా ఒక కంపెనీకి నీటిని సరఫరా చేయడానికే అధికప్రాధాన్యతనిస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. పండగల పూట కూడా ప్రజలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి రాకుండా చూడాలని కోరారు. నీటి సరఫరా మెరుగుదల కోసం ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందించేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మిషన్ భగీరథకు చెందిన ఎఇఇలతో పాటుగా ఇఇ వెంకటరెడ్డి హాజరయ్యారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలో కలెక్టర్, అలంపూర్, గద్వాల ఎమ్మెల్యేలు

**ఇటిక్యాల, అక్టోబరు 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని తేరు మైదానంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి పాల్గొని మహిళలు తీసుకొచ్చిన బతుకమ్మల మధ్య ఆటపాటలతో ఉత్సాహంగా ఆడిపాడి మహిళలను ఉత్తేజపరిచారు. అదేవిధంగా కలెక్టర్ సతీమణి, గద్వాల ఎమ్మెల్యే సతీమణి మహిళలతో కలిసి బతుకమ్మలతో ఆడిపాడారు. కార్యక్రమంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ లక్ష్మినారాయణ, అదనపు ఇంఛార్జి కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీఓ రామచందర్, మహిళా ఉద్యోగులు తదితరులు ఉన్నారు.



సద్దుల బతుకమ్మ వేడుకల్లో కలెక్టర్ సతీమణి, గద్వాల ఎమ్మెల్యే సతీమణి



తేరు మైదానంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు

## మానసిక ఆరోగ్యం మానవాళికి చాలా ముఖ్యమైనది

**సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రెటరీ జి.శ్రీనివాస్**

**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** మానసిక ఆరోగ్యం మానవులకి చాలా ముఖ్యమైనదని సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ జి. శ్రీనివాస్ అన్నారు. గురువారం మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రెటరీ జి. శ్రీనివాస్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతిరోజూ, మానసిక ఆరోగ్యాన్ని సార్వత్రిక మానవ హక్కుగా సమర్థిద్దాం, అందరూ కలిసి అభివృద్ధి చెందగల ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని నిర్మించుకుందామన్నారు. మానసిక ఆరోగ్యం మానవాళికి చాలా ముఖ్యమైనది అన్నారు. ఇది సంతృప్తికరమైన జీవితాలను గడపడానికి సహకరించడానికి అనుమతిస్తుంది. చిన్న పిల్లలకు సెల్ ఫోన్స్ ఇవ్వరాదని సెల్ ఫోన్లలో మంచి, చెడు రెండు ఉంటాయన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మనం డిప్రెషన్‌కు గురికావడం జరుగుతుంది. అది కూడా మనం మానసిక సమస్య అవుతుందన్నారు. మనం పిల్లలకు సైతాన్స్ నుంచి దూరం ఉంచడం మంచిదన్నారు. మన మనస్సు, మనహక్కు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అనేది జ్ఞానాన్ని మెరుగు పరచడానికి, అవగాహన పెంచడానికి సార్వత్రిక మానవ హక్కుగా ప్రతి ఒక్కరి మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే , రక్షించే చర్యలను నడపడానికి మానసిక ఆరోగ్యం, సార్వత్రిక మానవ హక్కు మానసికఆరోగ్యం ప్రజలందరికి ప్రాథమిక మానవహక్కు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ నాగేశ్వరి, జీవన్‌కుమార్, ఆర్ఎంఓ రమ్యశ్రీ, ఫసియొద్దిన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పారాలీగల్ వాలంటీర్స్ శారద, రూపిక పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రెటరీ జి.శ్రీనివాస్

## మహిళలను వేధిస్తే షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి

◆ షీటీమ్ పోలీస్ బాలరాజు

**నారాయణపేట టౌన్, అక్టోబరు 10 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పరమారెడ్డి కాలనీలో గురువారం షీటీం పోలీసులు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు, వేధింపులకు గురయితే మహిళలు ఏ విధంగా పోలీసులను సంప్రదించాలని, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాలు ఇలా పలు సామాజిక అంశాలపై కాలనీ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం పోలీసులు బాలరాజు, చెన్నయ్యలు మాట్లాడుతూ మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన లైంగిక వేధింపులకు గురైన, సెల్‌ఫోన్ ద్వారా అనుచిత మెసేజ్‌లు చేసి వేధించిన షీటీమ్ పోలీసులకు 8712670398 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల, దొంగతనాల పట్ల ప్రజలు కాలనీలలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు తక్షణమే సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100కు కాల్‌చేసి పోలీసులకు తెలపాలని కోరారు. కార్యక్రమంలో షీటీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, శిరీష, చెన్నరెడ్డి, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గంలో పెబ్బేరు మండలానికి పెద్దపీట

**పెబ్బేరు అక్టోబర్ 10 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో నిర్వహించిన పిఆర్‌టియుటిఎస్ 25 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రాష్ట్ర కమిటీలో పెబ్బేరు మండలానికి పెద్దపీట వేయడం జరిగింది. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా గుండ్రాతి నరసింహగౌడ్, కే చంద్రశేఖర్ రెడ్డి, అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కే ఈశ్వర్ రెడ్డి, పి మహేష్, జి అశోక్‌వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిగా డి దయానంద్, రాష్ట్ర మహిళా కార్యదర్శిగా షర్మిష్ట దేవిని రాష్ట్ర కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ లోకి పెబ్బేరు మండలానికి పెద్ద పీట వేసేందుకు కృషిచేసిన వనపర్తి జిల్లా పిఆర్‌టియుటిఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైద్దారెడ్డికి సూరచంద్రశేఖర్ మండల శాఖ తరపున పెబ్బేరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి చిన్నరాములు, బి దుర్గా ప్రసాద్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ , హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## మహిళా అభివృద్ధికి తోడ్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం ఆగదు రానున్న రోజుల్లో 3500 ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 10 ప్రభాతవార్త : మహిళా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని మహబూబ్‌నగర్ గ్రామీణ మండలానికి చెందిన 11 మందికి, అర్బన్ మండలానికి చెందిన 109 మందికి రెండు మండలాల్లో కలిపి మొత్తం 120 మంది లబ్దిదారులకు కళ్యాలక్ష్మి, షాదీ ముబబారక్ చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు. ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటన్నింటిని అధిగమించి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే ప్రధాన అంశంగా పరిగణించి, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజలకు అందిస్తున్నామని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3500ల ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, ఇండ్లు లేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో ఊరట కలిగిస్తుందని, మీ గురించి ఆలోచన చేసి మీకు అభివృద్ధి ఫలాలు అందించే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అన్నారు. దసరా పండగను అందరూ బాగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్, కౌన్సిలర్లు మోతిలాల్, రబియా అంజద్, పాషా, రషీద్, జాజిమొగ్గ నర్సింహులు, మోతిలాల్, మోసిన్, చెన్నవీరయ్య, ఏర్పాల నాగరాజు, పోతన్‌పల్లి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహా దుర్గాదేవి అవతారంలో అమ్మవారు



**దేవరకద్ర, అక్టోబరు 10 ప్రభాతవార్త :** శ్రీవాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం వాసవి మాత అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు ఒక అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అందులో భాగంగానే వాసవి మాత అమ్మవారు దుర్గామాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సంద ర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అర్చకుడు హరిశంకరశర్మ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ కల్వకన్నయ్య శెట్టితో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 840 కిలోల నల్లబియ్యం పట్టివేత



తనిఖీల్లో దాడులు నిర్వహించి సీజ్ చేసిన వాహనం, నల్లబెల్లం

**వెల్దండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి సర్కిల్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మహబూబ్‌నగర్ బృందం, కల్వకుర్తి ఎక్సైజ్ బృందం సంయుక్తగా నిర్వహించిన తనిఖీలో వెల్దండ బస్‌స్టాప్ సమీపంలో మహేంద్ర జైలో వాహనంలో హైదరాబాద్ బేగంబజార్ నుంచి అక్రమంగా 28 బస్తాల్లో 840 కిలోల నల్లబెల్లం, 40 కిలోల పట్టిక, 10 లీటర్ల నాటుసారాను అచ్చంపేట మండలం సిద్దాపూర్ గ్రామానికి తరలిస్తున్న కాత్రావత్ రమేష్‌ను అరెస్ట్ చేసి వాహనంతోపాటు నల్లబెల్లం, పట్టీకలను సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకట్‌రెడ్డి, కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగల పురస్కరించుకొని తనీఖీల ముమ్మరం చేపట్టామని, ఎవరైన నల్లబెల్లం, అక్రమ సారా తరలిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సృజన్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మనీందర్, పరుశరాం, తాజుద్దిన్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ నియామక పత్రాలు పొందిన వారు రిపోర్టు చేయాలి

◆ మహబూబ్‌నగర్ డిఈఓ రవిందర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 10 ప్రభాతవార్త:** డీఎస్సీ 2024 లో ఈనెల 9న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు పొందిన నూతన ఉపాధ్యాయులు మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని డీఈఓ రవిందర్ సూచించారు. గురువారం అభ్యర్థులు చాలావరకు డీఈఓ కార్యాలయంలో రిపోర్టు చేశారని ఇప్పటికి రిపోర్టు చేయని వారు శుక్రవారం తప్పనిసరిగా రిపోర్టు చేయాలని డీఈఓ ఆదేశించారు. అపాయింట్‌మెంట్ లెటర్‌ను జత చేసి కార్యాలయంలో సమర్పించాలని డీఈఓ సూచించారు.


## అథ్లెటిక్స్‌లో రాణించిన అన్నాచెల్లెలికి ఎంపి అభినందన




అన్నా చెల్లెలిని అభినందిస్తున్న ఎంపి డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 10 ప్రభాతవార్త :** ఈ నెల 7,8 తేదీలలో హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో సత్తాచాటి డెకథ్లాన్ విభాగంలో గోల్డ్‌మెడల్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన పాలమూరు అన్నా చెల్లెలు జ్ఞానేశ్వర్‌రెడ్డి, పౌర్ణమి గురువారం ఎంపి డికె అరుణను కలిశారు. మిడ్జిల్ మండలం మల్లాపూర్‌కు చెందిన జ్ఞానేశ్వర్‌రెడ్డి, పౌర్ణమిలకు మెడల్స్ వేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో అథ్లెటిక్స్‌లో మరింత రాణిస్తూ ఉన్నత స్థానాలకూ ఎదగాలన్నారు. ఆల్ ది బెస్ట్ ఛాంపియన్స్ అంటూ వెన్నుతట్టి ప్రోత్సహించారు.

## మహిషాసుర మర్ధినిగా అమ్మవారు



**జడ్చర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జడ్చర్ల కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆలయంలో 8 రోజు మహిషాసుర మర్ధినిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు.